వైభవంగా పీర్ల పండుగ


జిల్లాకేంద్రం రాంమందిర్ చౌరస్తాలో తరలి వచ్చిన జనం


చౌదూర్‌లో..

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా బుధవారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. మొహర్రం త్యాగానికి ప్రతీక అని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు.

జిల్లాకేంద్రంలోని పాత పాలమూరు, వీరన్నపేట, టీడీ గుట్ట, రామయ్యబౌలీ తదితర ప్రాంతాల్లో పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు. ముస్లింలు షర్బత్ పంపిణీ చేశారు.


బాదేపల్లి పాతబజార్‌లో ..


గుడ్డిమల్కాపూర్‌లో..

నవాబుపేట పరిధిలో కూచూర్, చౌదూర్, రంగంపల్లి, కాకర్‌జాల్, కొల్లూర్, మరికల్, యన్మన్‌గండ్ల, చాకలపల్లి గ్రామాల్లో వేడుక ఘనంగా జరిగింది. మహమ్మదాబాద్ పరిధిలో షేక్‌పల్లి, మంగంపేట్‌తండా, గాధిర్యాల్, మొకర్లాబాద్ తదితర గ్రామాల్లో పండుగ నిర్వహించారు.

మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు వాడ్యాల్, బోయిన్‌పల్లి, వేముల, కొత్తూర్, మున్ననూర్, చిల్వేర్, రాణిపేట్ గ్రామాలలో పీర్ల ఊరేగింపు ఘనంగా చేపట్టారు. డీఎస్పీ వెంటేశ్వర్లు ఆధ్వర్యంలో. బందోబస్తు నిర్వహించారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జడ్చర్ల పరిధిలోని బాదేపల్లి పాతబజార్ పీర్లమజీద్ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. యువకులు పలుచోట్ల షర్బత్ పంపిణీ చేశారు.

దేవరకద్ర పరిధిలోని గోపన్‌పల్లి, కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కౌకుంట్లలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. హన్వాడ పరిధిలో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పరిధిలో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.


కప్పెటలో పీర్ల ఉరేగింపు..


కూచూర్‌లో ..


మిడ్జిల్‌లో వేడుకలను తిలకిస్తున్న ప్రజలు


గాధ్యిరాల్‌లో..

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి


గంగాపురంలో లక్షపుష్పార్చన చేస్తున్న వేదపండితులు


జడ్చర్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా బుధవారం ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి) వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జడ్చర్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. సకలదేవతల ఆలయం, రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయం, నెక్కొండ స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం, వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో లక్షపుష్పార్చన నిర్వహించారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని దేవాలయాల్లో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పూజలు చేశారు. కందూర్ సమీపంలోని రామలింగేశ్వరాలయం, సాయిబాబా దేవాలయం, మూసాపేటలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రం వద్ద ఉన్న అయ్యప్ప దేవాలయం, పోల్కంపల్లి గుట్టపై ఉన్న శివాలయం వద్ద భక్తులు అభిషేకాలు, పూజలు చేశారు.


మూసాపేట అయ్యప్ప దేవాలయంలో..

పాండురంగస్వామివారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బండ్లగేరిలో కొలువైన శ్రీరుక్మిణి పాండురంగస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధ్వజారోహణంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో పునాతనమైన ఈ ఆలయాన్ని అందరం కలిసి పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాంతన్నయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మయ్య, చిన్న, రఘు, ఆనంద్‌కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట పరిధిలోని కొల్లూర్‌లో బుధవారం ఏకదశి ఉత్సవాలు ముగిశాయి. చింతలపురి చిన్నయ్యస్వామి జీవసమాధి వద్ద భక్తులు ప్రత్యేకపూజలు చేశారు.


జడ్చర్ల సాయినగర్ సకలదేవతల ఆలయంలో..


పెద్దగుట్ట రంగనాయకస్వామికి పూజలు


జడ్చర్ల సరస్వతిదేవి ఆలయంలో..

ట్రైసైకిళ్లు, ఉపకరణాల పంపిణీ

కోస్గి: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు కమిట్‌మెంట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మేరకు స్థానిక ఏబీకే ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్లను, చెవిటి వారికి చెవి మిషన్లు, దివ్యాంగులకు చేతికర్రలు పంపిణీ చేశారు. మొత్తం 150మందికి ఉపకరణాలు అందజేసినట్లు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మధుకర్‌రావు, టీపీసీసీ మెంబర్‌వార్ల విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, అన్న కిష్టప్ప, బెజ్జు రాములు, తుడుం శ్రీనివాస్, శ్రీనివాస్, ఇద్రీస్, టెంట్ నర్సింహా, సంస్థ ఈడీ ఝన్సీ రాధమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

జడ్చర్ల టౌన్: బాలానగర్ గంగాపురం రోడ్డు డబుల్‌లైన్‌గా మార్చేందుకు శంకుస్థాపన చేసినందుకు గాను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. బాలానగర్ మండలం అమ్మపల్లి వద్ద ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, నాయకులు యాదయ్య, ప్రవీణ్‌యాదవ్, లక్ష్మణ్ నాయక్, లింగ్యనాయక్, భీల్యా నాయక్, మహేందర్, సోమ్లనాయక్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎస్‌ఐకి సన్మానం

అడ్డాకుల: మూసాపేట ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాసులును బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. మహేందర్, తిరుపతయ్యగౌడ్, శ్రీనివాస్‌శర్మ, తాజోద్దీన్, ఖలీల్, శ్రవణ్, పాష ఉన్నారు.

డ్రైవర్‌కు ఎస్‌ఐ చేయూత

దేవరకద్ర: బలుసుపల్లికి చెందిన నిరుపేద మధు ఎవరూ లేని ఒంటరి కావడంతో పాటు ట్రాక్టర్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి లైసెన్స్ తీసుకునే స్థోమత లేక పోవడంతో దేవరకద్ర ఎస్‌ఐ నాగన్న చేయూత నందించారు. ఖర్చులకు సాయం అందించి డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయించారు. ఆర్టీఓ కార్యాలయం నుంచి వచ్చిన లైసెన్స్‌ను బుధవారం మధుకు అందజేశారు.

రైతు రుణమాఫీ సంబురాలకు ఏర్పాట్లు

గండేడ్: రైతులకు పంటరుణాలు మాఫీ చేస్తున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం 4గంటలకు పెద్దవార్వాల్ రైతువేదిక దగ్గర సంబురాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి రాష్ట్ర నాయకులు నర్సింహరావు, పుల్లారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి రానున్నట్లు వివరించారు.

మహమ్మదాబాద్: ప్రభుత్వ ఆదేశాలమేరకు రుణమాఫీ సంబురాలు నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు కేఎం నారాయణ తెలిపారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద కార్యక్రమం ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా ఉన్నా ఆయా గ్రామాల రైతులు తదితరులు హాజరుకావాలని కోరారు.

గోశాలకు దాణ అందజేత

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం పరిధిలోని గోశాలకు బుధవారం గ్రామానికి చెందిన రాములుగౌడ్ 130 కిలోల దాణాను పూజారి నాగరాజుస్వామికి అందజేశారు. గోశాలలోని ఉన్న ఆవులు, దూడలకు అవసరం అయిన దాణాను అడిగిన వెంటనే ఇచ్చిన దాతకు దేవస్థానం వారు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దవాగుపై చెక్ డ్యాం నిర్మించండి

మాగనూర్: మండల కేంద్రంలోని పెద్దవాగుపై చెక్‌డ్యాం నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వేసవికాలం వచ్చిందంటే తాగునీటి సమస్య తీవ్రతరం చెందుతుందని దానికి ప్రత్యామ్నాయ వనరుగా ఎన్‌హెచ్–167పై ఉన్న వంతెనను చెక్ డ్యాంగా ఏర్పాటుచేయాలని గ్రామస్తుల ఆకాంక్ష. దీనికి తోడు బ్యాక్ వాటర్ ఆగడంతో ఆహ్లాదకరమైన వాతారణం, గ్రామ సుందరీకరణలో భాగంగా అభివృద్ధి చెందుతుందని కోరుతున్నారు. అంతేకాకుండా ప్రస్తుత వర్షాకాలంలో వస్తున్న వరద నీరుతో బ్యాక్‌లో ఉన్న పంట పొలాలు పచ్చగా మారుతాయని కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే చెక్ డ్యాంలపై దృష్టిసారించి గ్రామస్తుల ఆకాంక్ష నెరవేర్చాలని కోరుతున్నారు.

ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత


ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పద్మావతి కాలనీలో నిర్వహించిన ఏకలవ్యుడి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గురువు లేకపోయినా అర్జునుడికి సమ ఉజ్జీగా ఏకలవ్యుడు విలువిద్యలో రాణించారని అన్నారు. పట్టుదల కలిగి, మంచి సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆనాడే ఆయన చాటి చెప్పారని తెలిపారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, సంజీవ్ ముదిరాజ్, వినోద్‌కుమార్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, టీవైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పాన్నకల్ కృష్ణయ్య, ఏకలవ్య సంఘం అధ్యక్షుడు నర్సిములు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏకలవ్యుడి జయంతిని పురస్కరించుకుని పద్మావతి కాలనీలో గల ఆయన విగ్రహానికి ఎంపీ డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంతా.. బురదమయం


శాఖాపూర్ రహదారిపై ఏర్పడిన బురద

అడ్డాకుల: మండల పరిధిలో 44వ నంబర్ జాతీయ రహదారిపై అక్కడక్కడా వర్షాలకు ఏర్పడుతున్న బురద వల్ల వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని పలుచోట్ల రహదారి పైకి బురద వస్తోంది. దాబా హోటళ్ల వద్ద నిలిచే భారీ వాహనాలతో రోడ్డు పక్కన గుంతలు ఏర్పడి వాటిలో చేరే వర్షం నీటితో సమస్య తలెత్తుతోంది. వాహనాలు రోడ్డు పక్క నుంచి రోడ్డుపైకి వచ్చే క్రమంలో బురద రోడ్డుపైకి రావడంతో రోడ్డుపై ఉండే చివరి వరుస కనిపించడం లేదు. కాటవరం తండా స్టేజీ ఎదురుగా, కాటన్ మిల్లు సమీపంలో, శాఖాపూర్ వద్ద ఇటు హైదరాబాద్, అటు బెంగళూర్ రోడ్డుపై బురద ఏర్పడుతోంది. ముఖ్యంగా రాత్రివేళ రోడ్డుపై బురద వల్ల చివరి వరుస గుర్తు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. శాఖాపూర్ వద్ద రహదారిపై ఏర్పడిన బురద కరిగెటను తలపిస్తోంది. రహదారి నిర్వాహకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



జడ్చర్ల: స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ శివకుమార్, మాజీ ఎంపీపీ నిత్యానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మినాజ్, కౌన్సిలర్ రమేశ్, నాయకులు వెంకటేశం, ఖాజ, కాశీనాథ్, శ్యామ్ పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

గండేడ్/మహమ్మదాబాద్: ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో ఓ మహిళ అంబులెన్స్‌లోనే ప్రసవించిన ఘటన మండలపరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. రుసుంపల్లికి చెందిన రామేశ్వరికి బుధవారం సాయంత్రం పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. ఈమేరకు 108 సిబ్బంది ఆస్పత్రికి తరలిస్తుండగా ఆమె మార్గమధ్యలో నంచర్ల సమీపంలో అంబులెన్సులోనే ప్రసవించారు. పండంటి మగబిడ్డకు ఆమె జన్మనిచ్చారని.. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. అనంతరం వారిని గండేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించామని వివరించారు. సిబ్బంది లక్ష్మీనారాయణ, అక్బర్ తదితరులు ఉన్నారు.

సంతాపం

గండేడ్: మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ తమ్మళి రాంచంద్రయ్య మృతికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. సంఘం మండల అధ్యక్షుడు బూనీటి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం దమగ్నాపురంలో దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదింటి ఆడపడుచులకు పెళ్లిళ్లు చేసేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి అరవింద్ కుమార్‌రెడ్డి, కౌకుంట్ల తహసీల్దార్ ఎల్లయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిడే లీగ్‌లో జిల్లా జట్టు సత్తా


షాదాబ్


శ్రీకాంత్‌యాదవ్


జైసింహ

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న హెచ్‌సీఏ ఏ–1 డివిజన్ త్రిడే లీగ్‌లో సాయిసత్య క్రికెట్ క్లబ్ జట్టుతో కొనసాగుతున్న మ్యాచ్‌లో ఉమ్మడి జిల్లా జట్టు సత్తా చాటుతోంది. 146 పరుగులతో బుధవారం రెండో రోజు బ్యాటింగ్ చేసిన జిల్లా జట్టు.. మొదటి ఇన్నింగ్స్‌లో 69.1 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో షాదాబ్ (64 నాటౌట్), రాఫే 46, కొండ శ్రీకాంత్ 40 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సాయిసత్య క్రికెట్ క్లబ్ జట్టు జిల్లా బౌలర్ల ధాటికి 54 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌట్ అయింది. జిల్లా బౌలర్లు జౌసింహ 14 ఓవర్లు వేసి, 35 పరుగులకు 4 వికెట్లు, శ్రీకాంత్ యాదవ్ 19 ఓవర్లు వేసి, 42 పరుగులకు 4 వికెట్లు తీశారు. మొదటి ఇన్నింగ్స్‌లో జిల్లా జట్టు 132 పరుగుల ఆధిక్యతను కనబరిచింది. గురువారం మూడో రోజు జిల్లా జట్టు రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేయనుంది.

పోరాట యోధుడు పండుగ సాయన్న


జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్


జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా పండుగ సాయన్న జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న పేరు జిల్లాకు పెట్టేందుకు తమవంతుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిలంచారు. పండుగ సాయన్న సేవాసంస్థ అధ్యక్షుడు కృష్ణముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, ఎన్‌పీ వెంకటేశ్, సంజీవ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్ టీడీగుట్ట ప్రాంతంలో పండుగ సాయన్న సమాధిని సందర్శించి నివాళి అర్పించారు.

పండుగ సాయన్నకు బీఆర్‌ఎస్ హయాంలోనే మంచి గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన పోరాట యోధుడని కొనియాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫౌండర్ కోటకదిర వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవాబుపేటలో ముదిరాజ్ మహాసభ నాయకులు లింగం, నర్సింహులు, రాజేష్, ఆనంద్, సంఘం మండల అధ్యక్షుడు లింగం, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, అంజయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. గండేడ్‌లో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని గోపాల్, ప్రధానకార్యదర్శి ర్యాకం కేశవులు, నర్సప్ప, అంజిలయ్య, వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

గండేడ్: ముదిరాజ్‌లు ఆర్థికంగా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని నాయకుడు నీలంమధు అన్నారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయన గండేడ్ మండల పరిధిలోని రుసుంపల్లి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆంజనేయులు, రాములు, నీలయ్య పాల్గొన్నారు.


గండేడ్‌లో..